# రెయిడెడ్

యాంటీ-ట్రాఫికింగ్ వ్యూహాలు,
సెక్స్ వర్కర్లు దాడులకి గురయ్యేక్రమాన్ని,
దోపిడీ చర్యలని ఎలా పెంచుతున్నాయి



**సంగ్రహం**

యాంటీ-ట్రాఫికింగ్ చర్యల పై జరుగుతున్న చర్చలు, తరుచూ వ్యభిచారం, మహిళల పై జరుగుతున్న హింస, బానిసత్వాల పై జరుగుతున్న వాదోపవాదాలతో మరుగునపడిపోతున్నాయి; పిల్లలపై జరుగుతున్న లైంగిక దోపిడీకి సంబంధించిన అభిప్రాయాలతో ఇది మరింత సంక్లిష్టంగా తయారవుతోంది. యాంటీ-ట్రాఫికింగ్ చొరవలు చాలా వరకూ ట్రాఫికింగ్, సెక్స్ వర్క్ ల మీద సంక్లిష్టతకి కారణం అవుతున్నాయి. దీనివల్ల అక్రమరవాణాకి గురైన వ్యక్తులు, సెక్స్ వర్కర్ల హక్కుల్ని కాలరాయడాన్ని చర్చించకుండా, ఈపరిస్థితి, అసలు సెక్స్ వర్క్ నే ఒక 'హింస'గా చూసే అభిప్రాయానికి దారితీస్తోంది.

ఇది యాంటీ-ట్రాఫికింగ్ సంస్థలు ఒక పక్కకి, సెక్స్ వర్కర్స్ హక్కుల సంస్థలు మరోపక్కకి విడిపోయేలా వాటి మధ్య చీలికకి దారితీసింది. అంతేకాక, ఈ చీలిక, సెక్స్ వర్క్ లో వుండే మహిళల హక్కులు కాపాడ్డానికి బదులు, అసలు సెక్స్ వర్క్ నే రూపుమాపాలని వాదించే వ్యూహాలకి దారితీసింది. యాంటి-ట్రాఫికింగ్ ఉద్బోదలు, లక్షలాది మంది మహిళా వలసదారుల వ్యధాగాధలని తోసిరాజంటున్నాయి. నైతికత, సంస్కృతుల విషయాలపై సంకుచితమైన అభిప్రాయాలు, ప్రచారాల వల్ల, సురక్షిత వలస, జీవనాధారాన్ని ఎందుకునే హక్కులు ఎప్పుడూ దెబ్బతింటున్నాయి.

సెక్స్ వర్క్ లో వుంటూ, రెయిడ్ కి గురై, రక్షింపబడి, పునరావాసం తీసుకున్న మహిళల అనుభవాలని వెలికి తీసుకువచ్చే ప్రయత్నమే ఈ ప్రస్తుత పరిశోధన. సెక్స్ వర్క్ లోకి మహిళల అక్రమరవాణాతో పోరాడేందుకు, అనుసరిస్తున్న రెయిడ్, రెస్క్యూ, రీహాబిలిటేషన్ వ్యూహాల గురించిన పరిమాణాత్మక సమాచారంతో, మేం మహిళల అనుభవగాధలనికూడా పరిశీలిస్తాం. సెక్స్ వర్కర్ల జీవితాలపై చట్టాలు, విధానాలు చూపిస్తున్న ప్రభావాలని ఈ అధ్యయనం వెల్లడిస్తుంది. రెయిడ్స్ లో 'రక్షింపబడి', వివిధ కాలపరిమితులపాటు 'పునరావాసం'పొంది, ఇప్పుడు తిరిగి సెక్స్ వర్క్ లోకే వచ్చేసిన మహిళల అనుభవాలపై ఈ పరిశోధన ప్రధానంగా దృష్టిసారిస్తుంది. వీరి సంక్లిష్టమైన అనుభవాల సారం, అక్రమరవాణా, సెక్స్ వర్క్ లో కొనసాగడాలమధ్య ఏకోన్ముఖంగా వుండని సంబంధాన్ని చూపిస్తాయి.

**సందర్భం**

చాలా ప్రధాన మానవ హక్కుల ఒప్పందాలు, కూటముల్లో భారతదేశంకూడా భాగస్వామి, వాటి అమలు స్థితిని పరిమితకాల విరామాల్లో అది తెలియజేస్తుండాలి. ఇటీవల సంవత్సరాల్లో, సెక్స్ వర్క్ పరిధిలోపల, మానవహక్కులని అమలుచేసే చట్రాన్ని మరింత బలోపేతం చేసేందుకు, ఆ ఒప్పంద మండలులకి నివేదించే పద్ధతుల్ని సెక్స్ వర్కర్స్, ఉద్యమకారులు చేపట్టేరు. రాజ్యాంగం పౌరులకి ప్రసాదించిన హక్కుల్లో భాగంగా సెక్స్ వర్కర్ల మానవ హక్కులని ప్రచారంచేసి, నెరవేర్చి, రక్షించి, గౌరవించేందుకు కృషిచే చర్యలు చేపట్టడం గురించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వెల్లడవుతున్న హక్కుల ఉద్బోదనలు వాదిస్తున్నాయి. అయితే, సెక్స్ వర్కర్ల మానవహక్కులని, వారు దాడులకి గురయ్యే ప్రమాదాలని, వారిని ఉపాంతం చేసే వైఖరులని మాత్రం గుర్తించడంలో భారతదేశం విఫలమైంది. భారతదేశంలో యాంటీ-ట్రాఫికింగ్ విధానాలు, ముఖ్యంగా ఇమ్మోరల్ ట్రాఫిక్ చట్టం, 1056 (ఐటిపిఎ), ట్రాఫికింగ్ ని, సెక్స్ వర్క్ ని ఒకేలా చూస్తూ, అక్రమంగా రవాణా అయినవారికి రక్షణ కల్పించడంలో విఫలమవుతోంది, ఫలితంగా అది సెక్స్ వర్కర్ల పై జరుగుతున్న హింస మరింత పెరగడానికి దోహదం చేస్తోంది.

ఇందుకు అసంబద్ధంగా, స్వాతంత్ర్యం వచ్చిన తరవాత దశకంలోనే ఐటిపిఎ శాసనం చేసినప్పటికీ, అసలు ట్రాఫికింగ్ అంటే ఖచ్చితంగా ఏమిటో మాత్రం 2013కు ముందు భారత చట్టాల్లో వేటిలోనూకూడా వివరంగా నిర్వచించలేదు. దీంతో, వాస్తవానికి ఐటిపిఎ అమలులో సెక్స్ వర్కర్ల జీవితాలపై ప్రభావం చూపించింది: అది ఆ పనిని నేరపూరితం చేసింది; కుటుంబాన్ని, పిల్లల్ని పెంచే హక్కుని నేరపూరితం చేసింది; గోప్యతా హక్కుని కాలరాసింది; ఇంటి నుంచి లేదా వేరే ఏ ఇతర స్థలం నుంచి వారిని అన్యాయంగా లేదా బలవంతంగా ఖాళీచేయించి, తొలగించేలా చేసింది. ఇందుకు వారి వయోజనుల అనుమతి లేకుండా చేసింది. ట్రాఫికింగ్ కి సంబంధించి చట్టం తాలూకు స్ఫూర్తికి, ఇందుకు సంబంధించిన కేసుల్లో దానికి భాష్యంచెప్పి, న్యాయమూర్తులు నిర్ణయాలు తీసుకుని, వాటిని అమలు చేస్తున్న తీరుకి, మధ్య అంతరాన్ని ఈ అధ్యయనం విశ్లేషించింది.

**అధ్యయనం**

భారతదేశంలో యాంటీ-ట్రాఫికింగ్ విధానాలు, ముఖ్యంగా ఇమ్మోరల్ ట్రాఫిక్ (ప్రివెన్షన్) చట్టం, 1956 (ఐటిపిఎ), ట్రాఫికింగ్ ని సెక్స్ వర్క్ ని ఒకే రీతిగా చూస్తోంది, అక్రమ రవాణాకు గురైన వ్యక్తులని రక్షించడంలో విఫలమై, ఫలితంగా సెక్స్ వర్కర్ల పై జరుగుతున్న హింస పెరగడానికి దారితీసింది.

భారతదేశంలో మానవహక్కుల కార్యకర్తలు, మానవ హక్కుల పరిశోధక సంస్థలు, సెక్స్ వర్కర్ కలెక్టివ్ ల మధ్య భాగస్వామ్య ఫలితమే ఈ పరిశోధన సాధ్యమైంది. భారతదేశానికి చెందిన సెక్స్ వర్కర్ కలెక్టివ్ వేశ్యా అన్యాయ్ ముక్తి పరిషత్ (విఎఎంపి), ఎన్‌జిఒ సంగ్రామ్, నెదర్లాండ్స్ కి చెందిన రైట్స్ ఫర్ ఛేంజ్ వారి సంయుక్త కృషి ఇది. భారత దేశంలో అధ్యయన భాగస్వాములు - వేశ్యా అన్యాయ్ ముక్తి పరిషత్, సహేలి హెచ్ఐవి/ఎయిడ్స్ కార్యకర్తా సంఘ్, ఆధార్ బహుదేశీయ సంస్థ, మహారాష్ట్ర; ఉత్తర కర్నాటక మహిళా ఒక్కుట్ట, కర్నాటక; కేరళ నెట్వర్క్ ఆఫ్ సెక్స్ వర్కర్స్, కేరళ, శ్రీజన్ ఫౌండేషన్, జార్ఖండ్. ఈ అధ్యయనం తాలూకు లక్ష్యాలు:

- అంతర్జాతీయ మానవహక్కుల ఫ్రేంవర్క్ ని భారతదేశంలో సెక్స్ వర్కర్స్ కు ఎలా వర్తింపజేస్తున్నారో అర్థం చేసుకోవడం
- మానవ హక్కుల ఫ్రేంవర్క్ ని సెక్స్ వర్కర్లు అర్థం చేసుకునేలా చేయడం, డాటా సేకరణ, విశ్లేషణా క్రమంలో అర్థవంతంగా పాల్గొనడం.
- పౌరులకి ప్రకటించిన హక్కులు, సెక్స్ వర్కర్ల జీవితాలకి వాటిని వర్తింపజేయడం మధ్య వున్న వ్యత్యాసాన్ని గుర్తించడం
- సెక్స్ వర్కర్లు ఎదుర్కొంటున్న హింస, ఉల్లంఘనల అనుభవాలని క్రోడీకరించడం
- రెయిడ్స్, రెస్క్యూ చొరవల చర్యలు సెక్స్ వర్కర్ల జీవితాలని ఏ రకంగా ప్రభావితం చేస్తున్నాయో విశ్లేషించి డాక్యుమెంట్ చేయడం
- వయోజన అంగీకారంతో వున్న సెక్స్ వర్కర్ల విషయంలో యాంటీ-ట్రాఫికింగ్ చట్టాలు, విధానాలు ఎలా వర్తింపజేస్తున్నారో కమ్యూనిటీ నెరేటివ్స్ ద్వారా విశ్లేషించడం.

**పరిశోధన**

విఎఎంపి, సంగ్రామ్ లు ఫ్రేంవర్క్ ని అభివృద్ధిచేసి, అధ్యయన సైట్లు కూడా వున్న జార్ఖండ్, కర్నాటక, కేరళ, మహారాష్ట్రల్లో సెక్స్ వర్కర్ సెలెక్టివ్ నుంచి పరిశోధక బృందాన్ని ఎంపి చేసింది. 2015 జూన్ లో నిర్వహించిన 'సెక్స్ వర్కర్ల తాలూకు మానవ హక్కులపై యాంటి-ట్రాఫికింగ్ చట్టాల ప్రభావాన్ని అంచనా వేయడం' అనే శిక్షణా వర్క్‌షాప్ ద్వారా సిద్ధాంతపరమైన ఫ్రేంవర్క్ ని నిర్దేశించింది. నిర్వహించాల్సిన విధాన క్రమానికి సంబంధించిన అంశాలతో 'కమ్యూనిటీ రిసెర్చ్ గైడ్' ని రూపొందించి, సహ పరిశోధకులకి అందజేసింది.

ఈ అధ్యయనానికి రైట్ గైడ్ (RighT Guide)ని అనుసరించడం జరిదింది, యాంటీ-ట్రాఫికింగ్ చట్టాలు, విధానాల తాలూకు మానవ హక్కుల ప్రభావాలని పరిశోధించేందుకు, వీటిని ప్రభుత్వం వాగ్దానం చేసిన మానవహక్కులకి అనుసంధానించేందుకు, దీని ఫలితాలని హక్కుల ఆధారిత, నిదర్శనాల ఆధారిత విధానాల సంస్కరణలకోసం మరింత సమర్థవంతంగా పనిచేసేందుకు వీలుకల్పించే సాధనం ఇది. ఈ రైట్ గైడ్ ని - హిందీ, మరాఠీ భాషల్లోకి అనువదించడం జరిగింది - రాజ్యం జవాబుదారీతనం, విషయపరిజ్ఞానం/నిదర్శనాల ఆధారంగా చర్యలు; పాల్గొనడం, పోరాటాల మధ్య వారధులు నిర్మించి, భాగస్వామ్యాలని ఏర్పచడం అనే సూత్రాల ఆధారంగా దీన్ని రూపొందించడం జరిగింది.

మొత్తం నాలుగు రాష్ట్రాల్లోనూ, ఫోకస్ గ్రూప్ చర్చలు (14 ఎఫ్‌జిడిల్లో 156 మంది పాల్గొన్నారు), సర్వే (243 మంది పాల్గొన్నారు), ఇంటర్వ్యూలు (23) తోసహా ప్రాథమిక వనరులైన వాటిని ఉపయోగించి ఈ అధ్యయనాన్ని నిర్వహించడం జరిగింది. ద్వితీయ శ్రేణి వనరుల్లో, న్యాయపరమైన, చట్టపరమైన చర్చలు, ఒప్పందాల డాక్యుమెంట్లు, ఐక్యరాజ్యసమితికి భారతదేశం అందజేసిన నివేదికలు కూడా వున్నాయి. భారతీయ శిక్షాస్మృతి (ఐపిసి), బాలన్యాయ చట్టం క్రింద ఐటిపిఎ తీర్పులతోపాటు, ఇతర చట్టాలనికూడా విశ్లేషించడం జరిగింది. సమాచారం సేకరించడానికి రైట్ టు ఇన్ఫర్మేషన్ దరఖాస్తుదారులనికూడా వినియోగించుకోవడం జరిగింది.

ఈ అధ్యయనానికి రైట్ గైడ్ (RighT Guide)ని అనుసరించడం జరిదింది, యాంటీ-ట్రాఫికింగ్ చట్టాలు, విధానాల తాలూకు మానవ హక్కుల ప్రభావాలని పరిశోధించేందుకు, వీటిని ప్రభుత్వం వాగ్దానం చేసిన మానవహక్కులకి అనుసంధానించేందుకు, దీని ఫలితాలని హక్కుల ఆధారిత, నిదర్శనాల ఆధారిత విధానాల సంస్కరణలకోసం మరింత సమర్థవంతంగా పనిచేసేందుకు వీలుకల్పించే సాధనం ఇది.

వివిధ పరిస్థితుల్లో పనిచేస్తున్న సెక్స్ వర్కర్ల పై యాంటీ-ట్రాఫికింగ్ చట్టాల ప్రభావాన్ని ఈ పరిశోధన అధ్యయనం చేసింది: అంటే, గ్రామీణ, పట్టణ; వీధులు, వ్యభిచారగృహాలు, లాడ్జిలులతోపాటు బహిరంగంగా సెక్స్ చేపట్టని, 'మరుగునవుండే' సెక్స్ వర్కర్లతో సహా అందరినీ పరిగణలోకి తీసుకుంది. ఇందులో పాల్గొన్నవారిని, ఈ విభాగాలకి సంబంధించి గుర్తించడం జరిగింది. ఈ పరిశోధనని, సెక్స్ వర్కర్స్ కలెక్టివ్ చురుగ్గా పనిచేస్తున్న స్థలాల్లో నిర్వహించారు, ఇలా చేయడం వల్ల ఈ పరిశోధనా కాలానికి మించి, వారు దీనిద్వారా వ్యూహాల్లో గుర్తించిన విషయాలని, ప్రచారం చేసే వీలు వుంటుంది. ప్రాథమికంగా గుర్తించిన విషయాలని పరిశోధకులు, పేరెంటింగ్ కలెక్టివ్ తాలూకు సభ్యులతో జరిగిన వాలిడేషన్ సమావేశంలో సమర్పించడం జరిగింది. ఇన్పుట్లని, సూచనలని చర్చించడం జరిగింది, ఈ సందర్భంగా గుర్తించిన విషయాలని పరిశోధనలో చేర్చడం జరిగింది.

2005 నుంచి 2017 మధ్య మహారాష్ట్రలోని కొల్హాపూర్, జల్గావ్, పూనె, సంగలి అనే నాలుగు పట్టణాల్లో రెయిడ్ కి గురైన 243 మంది మహిళల నుంచి ఇంటర్వ్యూలు, గ్రూప్ డిస్కషన్లు, ఇళ్ళని, రెస్క్యూ హోం లని సందర్శించడం ద్వారా సమాచారం సేకరించడం జరిగింది.

దిద్దుబాటు గృహాల నుంచి వదిలిపెట్టిన/వుడుదల చేసిన లేదా తప్పించుకుని వచ్చిన మహిళలని గుర్తించి వారితో, రెయిడ్ లో పట్టుపబడి, రకరకాల కాలపరిమితులపాటు పునరావాసం అనుభవించినటువంటి, స్వంత నిర్ణయంతో సెక్స్ వర్క్ లో వున్న మహిళలు, అలా విడుదలైన తరవాత ఇష్టపూర్వకంగా తిరిగి అదే వృత్తిని ఎందుకున్న మహిళల అనుభవాలే కేంద్రంగా, తరవాత దశ పరిశోధన నిర్వహించడం జరిగింది.

వ్యభిచార గృహాల మీద పనిచేస్తున్న కలెక్టివ్స్, సిబిఒలు, ఎన్ జిఒలు రెయిడ్స్ గురించి, వాటిలో పట్టుబడిన మహిళలను అనుసరించి వారి ద్వారా డాటా సేకరించడం జరిగింది. పూణేలో, కమ్యూనిటీ పరిశోధకులు, రెయిడ్లకి గురైన, రెస్క్యూ హోం ల నుంచి విడుదలైన వ్యక్తులతో మాట్లాడేరు. రెస్క్యూ హోంల్లో వున్న వారి స్థితిగతులు తెలుసుకోడానికి వాళ్ళు రైట్ టు ఇన్ఫర్మేషన్ పిటీషుకూడా దాఖలు చేసేరు. అక్కడకి మహిళలతో మాట్లాడ్డానికి వాటిని సందర్శించేరు. ఆ ప్రాంతంలో రెయిడ్ లో పట్టుబడిన మహిళలతో గ్రూప్ చర్చలు, వ్యక్తిగత ఇంటర్వ్యూలనికూడా కమ్యూనిటీ పరిశోధకులు నిర్వహించేరు.

ఇంటర్వ్యూల్లో మాట్లాడిన చాలా మంది మహిళలు, తమని విడుదల చేసినట్టయితే ఇక సెక్స్ వర్క్ కి స్వస్తి చెబుతామని ముందస్తు హామీగా కోర్టుకు అఫిడవిట్లని లేదా రెస్క్యూ ఎన్ జిఒలకు హామీపత్రాలని రాతపూర్వకంగా, సంతకం చేసి ఇచ్చినందుకువల్ల ఆయా సమాచారాన్ని సున్నితంగా పరిగణించి నియమాలని పాటించడం జరిగింది. గోప్యతని పాటించడం, కొంతమంది గుర్తింపుని మాస్క్ చేయడం కూడా జరిగింది.

గుర్తించిన విషయాలు

ఈ అధ్యయనం కీలకమైన ప్రశ్నలకి సమాధానాలకోసం నిదర్శనాలని శోధించే క్రమం: ఒకవేళ మహిళ బలవంతంగా సెక్స్ వర్క్ లోకి దిగివుంటే, తరవాత వాళ్ళు స్వచ్ఛందంగా తిరిగి సెక్స్ వర్క్ కే ఎందుకు రావాలనుకుంటున్నారు? వేరే ఏ ఇతర పని, ఉద్యోగం చేయడానికి తగిన నైపుణ్యాలు అర్హతలు లేకపోవడం వల్ల సెక్స్ వర్క్ లోకి దిగినట్టయితే, సంపాదించుకోడానికి తగిన అలాటి మెలకువలు, నైపుణ్యాలతో శిక్షణ ఇచ్చిన తరవాత కూడా వాళ్ళు తిరిగి అదే వృత్తిలోకి ఎందుకు దిగుతున్నారు? 'పరిస్థితుల వత్తిడి మూలంగా' వాళ్ళు సెక్స్ వర్క్ లోకి ప్రవేశించినట్టయితే, ఆ పరిస్థితులు మారిపోయి, మెరుగైన తరవాత కూడా వాళ్ళు తిరిగి ఎందుకు అదే వృత్తిలోకి ప్రవేశిస్తున్నారు? అన్యాపరులని నమ్మి వారి మోసంవల్ల, ప్రలోభాల వల్ల వాళ్ళు ఈ వృత్తిలోకి ప్రవేశించినట్టయితే, 'కొత్త' జీవితం ప్రారంభించేందుకు అవకాశం లభించిన తరవాతకూడా వాళ్ళు ఎందుకు తిరిగి అదే వృత్తిలోకి ప్రవేశిస్తున్నారు? జీవితంలో వేరే అవకాశాలు లేకపోవడం వల్ల ఇందులోకి ప్రవేశించారనుకున్నాకూడా, తిరిగి మళ్ళీ ఈ వృత్తిలోకే ఎందుకు వస్తున్నారు?

ఈ క్రిందన పొందుపరిచినవి పరిశోధనలో గమనించిన విషయాల సంగ్రహం:

ఈ యావత్ రెయిడ్ విధానక్రమం, రక్షించామనుకుంటున్న బాధితులకి ఎనలేని అగౌరవంగా సాగుతోంది. పరాభవంగా, మౌఖికంగా దుర్భాషలు, భౌతిక అక్రమాలు ఈ రెయిడ్స్ లో నిత్యకృత్యంగా మారిపోయేయి.

నీతిప్రవచక, ఏకపక్ష చట్టాలు

- ఈ సమస్యకు అసలు వేదిక చట్టం, ఇమ్మరల్ ట్రాఫిక్ ప్రివెన్షన్ చట్టం (ఐటిపిఏ) అసలు దీని పేరులోనే, మహిళలకు సంబంధించిన 'అనైతికత', 'ట్రాఫిక్' అనేవాటిని ఏకం చేస్తోంది, పైగా, అమలు చేసేప్పుడు దీని వ్యాఖ్యానం సెక్స్ వర్కర్ వ్యతిరేక వైఖరితో వుంటోంది.
- భారతీయ హైకోర్టులు, సుప్రీంకోర్టుల్లో 2010-17ల మధ్య నడిచిన న్యాయపరమైన కేసులని విశ్లేషించి చూస్తే, ఈ కేసుల సంఖ్యలో పెరుగుదలని, సెక్స్ వర్క్ ని నిషేధించాలనే లాబీలు బలంగా పనిచేస్తున్నాయని, వీటివెనుక వారి వ్యూహం ఇదేనని అర్థం అవుతుంది.
- న్యాయస్థానాల వివరణలు, నిర్వచనాలు, ఉత్తర్వులు, తీర్పులతో సహా న్యాయ యంత్రాంతం పనితీరు సెక్స్ వర్క్ ని నైతిక కోణం నుంచి తూలనాడ్డం లేదా నిరాకరించడం, వారి కుటుంబాల అధీనంలోవున్నప్పుడు మాత్రమే వయోజన సురక్షితంగా వుంటారని భావనతో మహిళలని చిన్నచూపు చూడ్డంగానే వుంటున్నాయి; 'సెక్స్ వర్కర్ తాలూకు జీవన ఆదాయాన్ని', సంపాదిస్తున్నవారిని నేరపూరితం చేయడం, చట్టవ్యతిరేకం చేయడం; తద్వారా వారి జీవనఆధారాన్ని ప్రభావితం చేయడమేకాక, వ్యభిచారగృహాల నిర్వాహకులు, ఖాతాదారులని తెచ్చే 'థర్డ్ పార్టీలు' వంటివారినికూడా ఇవి నేపూరిత వ్యక్తులని చేస్తున్నాయి.
- చట్టాన్ని అమలు చేసే యంత్రాంగాలు సెక్స్ వర్కర్ల పట్ల తీవ్రంగా వుంటున్నాయి, వీరిపై హింసని, జైళ్ళలో పెట్టడాన్ని, జరిమానాలు, దండగలని సమర్థించడానికి తరుచూ పోలీసులు చట్టాన్ని ఉపయోగిస్తుంటారు, ఇలాంటప్పుడు న్యాయ వ్యవస్థ పెద్దగా వీరికి అండగా వుండదు.

రెయిడ్స్, ఆ తరవాత వ్యవహారం

- రెయిడ్స్ నిర్వహించే సమయంలో పోలీసుల ఏకపక్ష వైఖరి, సెక్స్ వర్కర్ల హక్కుల పట్ల ఏమాత్రం గౌరవం లేకపోవడం, బిల్డింగ్స్ లో నివశిస్తున్నవారందరూ వ్యభిచారగృహాలవారేననే సాధారణ ప్రవర్తన వుంటుంది.

- ఈ యావత్ రెయిడ్ విధానక్రమం, రక్షించామనుకుంటున్న బాధితులకి ఎనలేని అగౌరవంగా సాగుతోంది. పరాభవంగా, మౌఖికంగా దుర్భాషలు, భౌతిక అక్రమాలు ఈ రెయిడ్స్ లో నిత్యకృత్యంగా మారిపోయేయి.

- మీడియాని దుర్వినియోగం చేయడం, గోప్యతా హక్కుని ఉల్లంఘించడం సర్వసాధారణం అయిపోయేయి. రెయిడ్ కథలని సంచలనాత్మకం చేయడం కోసం, కావాలనే మహిళలని అగౌరవపరచడం కోసం పోలీసులు, మీడియా కలిసి పనిచేయడం కూడా జరుగుతోంది.
- లైంగిక బలాత్కారాలు, సెక్స్ వర్కర్ల నుంచి మామూళ్ళు అనేవి పోలీసులు రెయిడ్స్ చేయకుండా వుండేందుకు బీమాగా లేదా పోలీసులు తప్పుగా ప్రవర్తించకుండా వుండేందుకు బీమా గా తయారయ్యేయి.
- గర్భనిరోధక తొడుగులు తమతో తీసుకువెళ్ళే సెక్స్ వర్కర్లపై చట్టాన్ని ఏకపక్షంగా అమలు చేసి, వారిని నిర్బంధం లోకి తీసుకువడం వల్ల హెచ్ఐవి నిరోధక చర్యలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతోంది. అలా

నిర్బంధంలోకి తీసుకున్న తరవాత వారికి బలవంతంగా పరీక్షలు నిర్వహించడం, హెచ్ఐవి స్థితిని ప్రచారం చేయడం కూడా చట్టవ్యతిరేకమే.

- పోలీసులు సెక్స్ వర్కర్ల పట్ల ఏమాత్రం భయం లేకుండా హింసని ప్రయోగించడం అనేది సమాజంలో మిగతా వారుకూడా వారితో అలాగే ప్రవర్తించేందుకు దారితీస్తోంది.

- పోలీసులు దురాగతాలు సాధారణమైపోయేయి, కొన్ని కేసుల్లో అయితే, పోలీసు కస్టడీలో వున్నవారితో బలవంతంగా చాకిరీ చేయించుకోడం లేదా టార్చర్ పెట్టడం వంటివి కూడా జరుగుతున్నాయి.
- కోర్టులకి హాజరైనప్పుడు, సెక్స్ వర్కర్లని ఒక పద్ధతిప్రకారం అవమానిస్తారు. అక్కడ ఇంకా న్యాయ ప్రక్రియ ప్రారంభం కాకుండానే, నిర్బంధించిన మహిళలని నేరస్తులుగా పరిగణిస్తూ, వారి హక్కులని పూర్తిగా కాలరాస్తుంటారు. కేసులు అబద్ధాలైనప్పటికీ వారు తమ 'తప్పుని ఒప్పుకుంటాని' బలవంతంగా చెప్పిస్తుంటారు.

రెస్క్యూ : మెరుగైన జీవితపు భ్రమ
- సెక్స్ వర్క్ నుంచి 'కాపాడి' తీసుకువచ్చిన మహిళలతో ఆ పునరావాస గృహాల్లో బలవంతంగా లైంగిక సేవలు చేయిస్తున్నారు. దాంతో అవి "పునరావాస బాధిత కేంద్రాలు"గా మారిపోతున్నాయి.
- సత్వర అభివృద్ధి అనే కార్పొరేట్ ఆర్థికరంగం అమలవుతున్న నేపథ్యంలో, అసలు "స్కిల్ డెవలప్మెంట్" అనేదానికి ప్రయోజనం లేకుండా పోయింది. కుట్టుపని లేదా అప్పడాలు తయారీ, పచ్చళ్ళ తయారీ లాంటి నైపుణ్యాలు ఆర్థికంగా భరణీయమైనవికాకుండా పోతున్నాయి.
- న్యాయస్థానాల తాలూకు విధానక్రమ విషయాలు సెక్స్ వర్కర్లకి వ్యతిరేకంగా నిలుస్తున్నాయి., వీటి నుంచి వారినివారు బయటపడేసుకోడానికి వారు అతి వడ్డీరేట్లకి పెద్ద మొత్తాలు ఎక్కడెక్కడో అప్పుతెచ్చుకోవాల్సి వస్తోంది.
- జైలు నుంచి విడుదలయ్యేసరికి, సెక్స్ వర్కర్లు, ఖైదులో వున్నకాలంలో జీవనాధారం కోల్పోవడం, పెద్దఎత్తున అప్పులపాలవడం జరుగుతోంది. ఇంక దీంతో వారు అప్పుడు కట్టుబానిసలవడం లేదా ఇతర దోపిడీ విధానాల్లో చిక్కుకుపోతున్నారు. దోపిడీ పీడనల నుంచి మహిళలని రక్షించడానికి చేపట్టిన ఈ క్రమాలు అందుకు విరుద్ధంగా తయారవుతున్నాయి.
- ఇలా విడుదలైన తరవాత, సెక్స్ వర్కర్లు మరిన్ని దాడులకు అనువుగా, వ్యభిచార గృహాల యజమానుల గుప్పిట్లోకి వెళ్ళిపోతారు, ఎందుకంటే, మరిన్ని రెయిడ్స్ జరక్కుండా, ఆ యజమానులు పోలీసులకి భారీ మొత్తాలు చెల్లిస్తుంటారు. ఎక్కడికైనా వెళ్ళిరావడం, క్రమంతప్పకుండా ఆరోగ్య తనిఖీలకి హాజరుకావడంకూడా మానివేయాల్సి వస్తుంది.

ట్రాఫికింగ్ తో కలెక్టివ్స్ ద్వారా పోరాడ్డం

- సెక్స్ వర్క్ లోకి బాలికలు, మహిళల అక్రమ రవాణాతో పోరాడ్డానికి సెక్స్ వర్క్ కలెక్టివ్స్ సమర్థవంతమైన వ్యూహాలని రచించుకున్నాయి.

రెయిడ్స్ లో పట్టుబడి, 'కాపాడబడి' విడుదల అయిన తరవాత, వారిలో చాలా ఎక్కువ శాతం సెక్స్ వర్కర్లు తిరిగి సెక్స్ వర్క్ లోకే వచ్చేశారు. ఇలా సెక్స్ వర్క్ కే తిరిగి వచ్చినవారిలో, అంతకు ముందు అక్రమరవాణా ఫలితంగా ఇలా మారినవారు, స్వయంగా నిర్ణయించుకుని దీనిలోకి దిగినవారూకూడా వున్నారు. రెయిడ్, రెస్క్యూ ల అనంతరం, సెక్స్ వర్క్ ని వదిలిపెడతామని ముందస్తు హామీలు వ్రాసి, సంతకం చేసి ఇచ్చినప్పటికీ, పెద్ద రిస్క్ ఎదుర్కొంటూకూడా వాళ్ళు తిరిగి అదే సెక్స్ వర్క్ కి వచ్చేశారు.

ఈ అంకెలు
మనకి ఏం చెబుతున్నాయి,
ఈ గణాంకాల వెనుక వున్న
మహిళలు చెప్పేది వినడానికి
మనం సిద్ధంగా వున్నామా?

1. రెయిడ్స్ నిర్వహించిన కాలంలో **0.82% (243** మందిలో ఇద్దరు) మంది మాత్రమే మైనర్లు, మిగతావారందరూ వయోజనులే.
2. రెయిడ్ జరిగిన కాలంలో తాము స్వచ్ఛందంగానే లైంగిక వృత్తిని ఎన్నుకున్నామని, తమని 'కాపాడక్కర్లేద'ని **79% (243** మందిలో **193** మంది**)**, మహిళలు చెప్పేరు.
3. అక్రమరవాణాకు గురై, ప్రస్తుతం సెక్స్ వర్క్ చేస్తున్న **36% (36** మందిలో **13** మంది**)** మంది మహిళలు తాము ఈ వృత్తిలోనే వుండదల్చుకున్నామని చెబుతున్నారు.
4. విడుదలైన వారిలో **77% (218** మందిలో **168** మంది**)** మహిళలు తిరిగి సెక్స్ వర్క్ లోకే వచ్చేశారు.

**ముగింపు వాక్యం: ముఖ్యాంశాలు**

రెయిడ్స్ నిర్వహిస్తున్న, వాటికి ఉత్తర్వులు ఇస్తున్న పోలీసులు, ఎన్‌జిఒలు, రెయిడ్స్ సందర్భంగా దాన్ని ఎదుర్కొంటున్న వ్యక్తుల తాలూకు సంక్లిష్ట సున్నితత్వాల గురించి ఏమాత్రం పట్టించుకోడం లేదు. రక్షించేమని అనుకుంటున్న వారిపట్ల వీరి ప్రవర్తన, వారు చెప్పేది వినక్కర్లేదనే మనస్తత్వం ఈ యావత్ వ్యవస్థలోనూ, వుంటూ అంతటా 'వీరు బాధితులు' అన్న భావనే కొనసాగుతోంది. దీనికి విరుద్ధంగా, సెక్స్ వర్క్ లో మైనర్లు అన్న వాదనని ఈ రెయిడ్స్ కి ఒక సాకుగా, మద్దతు వాదనగా ముందుకు తీసుకువస్తుంటారు. కాని, ఈ పరిశోధనలో తేలిందేంటంటే, రెయిడ్స్ లో దొరికిన మైనర్ల శాతం చాలా తక్కువే. దీనికితోడు, కాపాడేందుకుగాను రెయిడ్స్ చేసి పట్టుకుని ఖైదుచేసిన తరవాత విడుదల చేసిన సెక్స్ వర్కర్లలో చాలా ఎక్కువశాతం మంది మట్టుకు తిరిగి అదే వృత్తిని ఎంచుకున్నారు. ఇలా తిరిగి వచ్చిన సెక్స్ వర్కర్లలో ఇంతకు ముందు ట్రాఫికింగ్ వల్ల దీంట్లోకి వచ్చినవారు, అలాగే స్వీయ నిర్ణయం వల్ల దీంట్లోకి వచ్చినవారూకూడా వున్నారు. రెయిడ్, రెస్క్యూ జరిగిన తరవాత, ఇక మీదట తాము ఈ సెక్స్ వర్క్ లోకి అడుపెట్టమని, దాన్ని వదిలిపెడతామనే ముందస్తు హామీలు ఇచ్చి, గొప్ప రిస్క్ ని ఎదుర్కొంటూకూడా చాలా మంది తిరిగి ఇదే పనిలోకి వచ్చేశారు.

ఈ అధ్యయనంలో వెల్లడైన నిదర్శనాలు, ఈ రెస్క్యూ, రిస్టోర్ కార్యక్రమాలు విచక్షణారహితంగా, హింసాత్మకంగా, వారి సమూహాలకి విధ్వంసకరమైన చొరబాటుగా పరిణమించాలని తెలుతోంది. అంతేకాక, సెక్స్ వర్క్ లో వున్న మైనర్ల

సమస్యని, సెక్స్ వర్క్ లోకి బలవంతంగా దించబడినవారి సమస్యలని పరిష్కరించడంలోకూడా నిరుపయోగంగా వున్నాయనికూడా తేలుతోంది. ట్రాఫికింగ్ కి గురవుతున్న వ్యక్తులు ఎదుర్కొంటున్న దారుణ పరిస్థితిని తరాలతరబడి నిర్వహిస్తున్న పోలీస్ రెయిడ్స్ ఏమాత్రం పరిష్కరించలేకపోతున్నాయి.

ఈ చీకటి సొరంగం చివర్లో మిణుకుమంటూ కనిపిస్తున్న వెలుగు ఒక్కటే, తమ స్వంత జీవితాల్లోను, ఈ సెక్స్ వర్క్ లోకి అక్రమంగా వచ్చిపడిన మైనర్లు, మహిళలు ఎదుర్కొంటున్న హింసని, దురన్యాయాలని నిర్మూలించుకోడానికి చైతన్యవంతులైన సెక్స్ వర్కర్లు కలెక్టివ్స్ గా సంఘటితమవుతున్నారు. ఏ సమూహంలోనైనా, రక్షించడం అనే ఆలోచన, బయట నుంచి పోలీసుల అణచివేత ద్వారా అమలు అయితేగనక, దాని మూల వుద్దేశమైన రక్షణకు బదులు అది హింసగా, సమస్యని ఇంకా పెద్దగా చేసేలాగా మాత్రమే తయారవుతుంది.

ప్రత్యేకంగా ఒక వ్యభిచార గృహం లేదా ఆ సమూహానికి చెందిన సెక్స్ వర్కర్లు అయిన మహిళలు పాల్గొని, పాత్ర వహించకుండా జరిగే ఏ రెయిడ్, రెస్క్యూ వ్యూహమైనా కూడా సెక్స్ వర్క్ లోకి బలవంతంగా నెట్టబడిన మహిళలకి ఎటువంటి రక్షణా కల్పించలేదు. ఈ చర్చకి కేంద్రంగా వున్న మహిళల గొంతులు ఇంకా పెద్దగా వినిపించగలిగిననాడు ఇది మరింత స్పష్టం అవుతుంది.

భారతదేశంలో మానవహక్కుల కార్యకర్తలు, మానవ హక్కుల పరిశోధక సంస్థలు, సెక్స్ వర్కర్ కలెక్టివ్ ల మధ్య భాగస్వామ్య ఫలితమే ఈ పరిశోధన సాధ్యమైంది. భారతదేశానికి చెందిన సెక్స్ వర్కర్ కలెక్టివ్ వేశ్యా అన్యాయ్ ముక్తి పరిషత్ (విఎఎంపి), ఎన్‌జిఒ సంగ్రామ్, నెదర్లాండ్స్ కి చెందిన రైట్స్ ఫర్ ఛేంజ్ వారి సంయుక్త సారథ్యంలో ఇది నిర్వహించడం జరిగింది. భారత దేశంలో ఈ అధ్యయనానికి భాగస్వాములు - వేశ్యా అన్యాయ్ ముక్తి పరిషత్, సహేలి హెచ్ఐవి/ఎయిడ్స్ కార్తకర్తా సంఘ్, ఆధార్ బహుదేశీయ సంస్థ, మహారాష్ట్ర; ఉత్తర కర్నాటక మహిళా ఒక్కుట్ట, కర్నాటక; కేరళ నెట్వర్క్ ఆఫ్ సెక్స్ వర్కర్స్, కేరళ, శ్రీజన్ ఫౌండేషన్, జార్ఖండ్.

ఈ అధ్యయనం కీలకమైన ప్రశ్నలకి సమాధానాలకోసం నిదర్శనాలని శోధించే క్రమం: ఒకవేళ మహిళ బలవంతంగా సెక్స్ వర్క్ లోకి దిగివుంటే, తరవాత వాళ్ళు స్వచ్ఛందంగా తిరిగి సెక్స్ వర్క్ కే ఎందుకు రావాలనుకుంటున్నారు? వేరే ఏ ఇతర పని, ఉద్యోగం చేయడానికి తగిన నైపుణ్యాలు అర్హతలు లేకపోవడం వల్ల సెక్స్ వర్క్ లోకి దిగినట్టయితే, సంపాదించుకోడానికి తగిన అలాటి మెలకువలు, నైపుణ్యాలతో శిక్షణ ఇచ్చిన తరవాత కూడా వాళ్ళు తిరిగి అదే వృత్తిలోకి ఎందుకు దిగుతున్నారు? 'పరిస్థితుల వత్తిడి మూలంగా' వాళ్ళు సెక్స్ వర్క్ లోకి ప్రవేశించినట్టయితే, ఆ పరిస్థితులు మారిపోయి, మెరుగైన తరవాత కూడా వాళ్ళు తిరిగి ఎందుకు అదే వృత్తిలోకి ప్రవేశిస్తున్నారు? అన్యాయపరులని నమ్మి వారి మోసంవల్ల, ప్రలోభాల వల్ల వాళ్ళు ఈ వృత్తిలోకి ప్రవేశించినట్టయితే, 'కొత్త' జీవితం ప్రారంభించేందుకు అవకాశం లభించిన తరవాతకూడా వాళ్ళు ఎందుకు తిరిగి అదే వృత్తిలోకి ప్రవేశిస్తున్నారు? జీవితంలో వేరే అవకాశాలు లేకపోవడం వల్ల ఇందులోకి ప్రవేశించారనుకున్నాకూడా, తిరిగి మళ్ళీ ఈ వృత్తిలోకే రావాలని ఎందుకు ఎంచుకుంటున్నారు?